నేడు గణపతి ఆలయంలో పూజలు

మారేడ్‌పల్లి, మార్చి 10: సికింద్రాబాద్‌లోని గణపతి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. నేటితో 200 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నది. సందర్భంగా సోమవారం ఆలయంలో అభిషేకాలు, హోమాలు, శిలాఫలకం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ చైర్మన్ ఓదెల సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5:45 గంటలకు గణపతి స్వామివారికి మహాభిషేకం, అలంకార సేవ, ఉదయం 8:30 గంటలకు లక్ష్మీగణపతి హోమం, 11 గంటలకు శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు.

నేడు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

సికింద్రాబాద్, మార్చి 10: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో నేడు పలు అభివృద్ధి పనులను సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ పారంభిస్తారు. సోమవారం ఉదయం 11 గంటలకు సీతాఫల్‌మండిలోని జోషి కాంపౌండ్‌లో సీవరేజీ పైప్‌లైన్ల నిర్మాణ పనులు, వాటర్ ట్యాంక్ మరమ్మతు పనులను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, స్థానిక కార్పొరేటర్ హేమ, అధికారులతో కలిసి ప్రారంభిస్తారని నాయకులు తెలిపారు.

ఆర్థిక సాయం : ఉపవాస దీక్షలు కొనసాగే పవిత్ర రంజాన్ మాసంలో ఓ యువకుడి పండ్ల వ్యాపారానికి బీజేపీ నాయకులు వెల్లాల రామ్మోహన్ అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సనత్‌నగర్ అల్లాద్దీన్ కోఠికి చెందిన మహ్మద్ రియాజుద్దీన్ ఆల్విన్ వోల్టాస్ మసీదు ఎదుట పండ్ల వ్యాపారాన్ని నిర్వహిస్తాడు. ఇటీవల ఆర్థికంగా బాగా చికితిపోయాడు. రంజాన్ దీక్షలు ప్రారంభమైనా పండ్ల వ్యాపారానికి తగిన మొత్తం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు వెల్లాల రామ్మోహన్ రియాజుద్దీన్‌కు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
– అమీర్‌పేట్, మార్చి 10

నీటి చౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవు

జలమండలి జీఎం వినోద్‌కుమార్

బేగంపేట్, మార్చి 10: నీటి చౌర్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మారేడ్‌పల్లి జలమండలి జీఎం వినోద్‌కుమార్ తెలిపారు. బేగంపేట్ డివిజన్‌లోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీలో పబ్లిక్ నల్లాల ద్వారా నీటి చౌర్యానికి పాల్పడుతున్నట్టు స్థానికుల ద్వారా ఫిర్యాదు అందుకున్నారు. దీంతో ఆదివారం బేగంపేట్ ప్రకాశ్‌నగర్ జలమండలి సెక్షన్ మేనేజర్ వెంకట్‌రెడ్డితో కలిసి బేగంపేట్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలతో పాటు ఓల్డ్ కస్టమ్స్ బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లోని పబ్లిక్ నల్లాలు పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలకు నీటి సరఫరాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా అవసరాల కోసం పబ్లిక్ నల్లాలను ఏర్పాటు చేశామని అన్నారు. నల్లాలకు అక్రమంగా మోటార్లు పెట్టి నీటిని తోడేస్తే కేసులు నమోదు చేసి మోటార్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

పబ్లిక్ నల్లాల ద్వారా కమర్షియల్ అవసరాల కోసం నీటిని తోడేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఓల్డ్ కస్టమ్స్ బస్తీలో ఇలా నీటి చౌర్యానికి పాల్పడుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. మరోసారి ఫిర్యాదులు అందింతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఓల్డ్ కస్టమ్స్‌బస్తీలో పబ్లిక్ నల్లాలను పరిశీలిస్తున్న జమండలి అధికారులు

పార్టీ అవకాశమిస్తే .. మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేస్తా

కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

కంటోన్మెంట్, మార్చి 10: బీఆర్ఎస్ అధిష్ఠానం అవకాశం కల్పిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేస్తానని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న రోజుల్లో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తుచేశారు. ఈ క్రమంలోనే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాలను గెలుచుకోవడం ఇందుకు నిదర్శనంగా ఆయన అభివర్ణించారు. తనకు మల్కాజిగిరి పార్లమెంటుకు సంబంధించి అన్ని నియోజకవర్గాల్లో మంచి పరిచయాలు ఉన్నాయని, పార్టీ అవకాశం కల్పిస్తే తాను ఎంపీగా పోటీ చేస్తానని జక్కుల మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

సికింద్రాబాద్ బీజేపీ ఓబీసీ మోర్చా కన్వీనర్‌గా సతీశ్‌రాజ్

నియామకపత్రం అందుకుంటున్న సతీశ్‌రాజ్

సికింద్రాబాద్,మార్చి10: బీజేపీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్‌గా వీరబోయిన సతీశ్‌రాజ్ నియమితులయ్యారు. సీతాఫల్‌మండి డివిజన్‌కు చెందిన ఆయనకు ఆదివారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్‌తోపాటు నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సేతి మహేశ్, కందాడి నాగేశ్వర్ రెడ్డి, కనకట్ల హరి అరవింద్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

స్కై ఫౌండేషన్.. అన్నదానం

అన్నదానం చేస్తున్న ఫౌండేషన్ అధ్యక్షుడు సంజీవ్‌కుమార్, పావని, సభ్యులు

బన్సీలాల్‌పేట్, మార్చి 10: పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 248వ అన్నదానం నిర్వహించారు. రోడ్ల పక్కన ఉంటూ ఆకలితో అలమటించే వృద్ధులను, నిరాశ్రయులను, దివ్యాంగులను అప్యాయంగా పలకరించి వారికి భోజనం సమకూర్చామని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు. అనాథలు, నిరాశ్రయులను చేరదీసి వారికి ఉపాధి అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వారు అన్నారు. కార్యక్రమంలో సభ్యులు సుధ, ఆకాంక్ష, సంతోషి, అర్చన, కీర్తి, కోమల్, అఖిల్, వంశీ, గౌతమ్, శుభం, నిఖిల్, రవి, సాయికిరణ్ పాల్గొన్నారు.

మోదీ పాలనే గెలిపిస్తుంది

మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

బాపూజీ నగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, శ్రీగణేశ్, జంపన ప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 10: ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనే తనను మల్కాజిగిరిలో ఎంపీగా గెలిపిస్తుందని బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. బాపూజీనగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన పూజలకు ఈటల హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్లుగా ప్రధాని మోడీ చేసిన అభివృద్ధి పనులే తిరిగి బీజేపీని మరోసారి అధికారంలోకి తెనున్నాయని ఆయన జోస్యం చెప్పారు. మోడీ తీసుకున్న అనేక సాహసోపేతమైన నిర్ణయాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని అన్నారు. ముఖ్యంగా ఆర్టికల్ 370 రద్దు, త్రిబుల్ తలాక్, నోట్ల రద్దు, అయోధ్య రామాలయ నిర్మాణం ఇలా అనేక ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న వాటిని మోడీ తన హయాంలో చేపట్టారన్నారు. ప్రత్యర్థులు ఎవరైనా.. ఈసారి జరిగే ఎన్నికల్లో మల్కాజిగిరిపై కాషాయపు జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీగణేశ్, ఇటికి శ్రీకిషన్, అజిత్, ప్రేమ్‌కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఆరెకటికల సమస్యలు పరిష్కరించాలి

కాచిగూడ: ఆరెకటికలను బీసీ'డి' నుంచి బీసీ'ఎ'లోకి మార్చాలని మాజీ ఫ్లోర్‌లీడర్ ఎస్.గోపాల్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. కాచిగూడ నింబోలిఅడ్డా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆరెకటికలకు ప్రత్యేక ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలని, మహారాష్ట్రలో ఆరెకటికలు ఎస్సీ జాబితాలో కర్ణాటకలో బీసీ 'ఎ'లో ఉన్నారని గుర్తుచేశారు. నేడు సాయంత్రం నింబోలి అడ్డా ఏకే భవన్‌లో ఎమ్మెల్యే డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామికి అభినందన సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

డ్రైనేజీ పనులు పూర్తి చేయండి

కాచిగూడ, మార్చి 10: స్థానిక ప్రజల సహకారంతో డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కార్పొరేటర్ ఉమాదేవి అన్నారు. కాచిగూడ డివిజన్‌లోని రహమత్‌బాగ్, చెప్పల్‌బజార్ తదితర ప్రాంతాల్లో ఆదివారం పర్యటించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర బీజేపీ ఉపాధ్యక్షుడు కన్నె రమేశ్‌యాదవ్, భీంరాజ్, ఆర్.సంతోష్, సూలం రవియాదవ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

పార్కులో పారిశుధ్య పనులు

ఎర్రగడ్డ : రాజీవ్‌నగర్ కాలనీలో ఆదివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం సహకారంతో జరిగిన కార్యక్రమంలో మైత్రి వాకర్స్ అసోసియేషన్, హరిత ఫౌండేషన్, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొని రాజీవ్‌నగర్‌లోని పార్కు–3లో పారిశుధ్య పనులు నిర్వహించారు.

పంటలకు మద్దతు ధర కల్పించాలి

హిమాయత్‌నగర్, మార్చి10 : పంటలకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని రిటైర్డ్ ప్రొఫెసర్ సోమమర్ల, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ కోరారు. పంటలకు అయ్యే ఖర్చుతో పాటు అదనంగా మద్దతు ధర ఇవ్వాలని డాక్టర్ స్వామినాథన్ చేసిన సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం హిమాయత్ నగర్‌లోని మఖ్దుం భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ.. పసుపు రైతులకు ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేయకుండా కేంద్రం కాలాయాపన చేస్తుందన్నారు. పంటల బీమా లేకపోవడం తో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘం నాయకులు ప్రభులింగం, సంజీవరెడ్డి, మురళీధర్‌రెడ్డి, సంధ్య, సురేశ్, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రయ్య, నరేశ్, సత్యవతి పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

ముదిరాజ్ మహాసభ మహిళా దినోత్సవంలో మాట్లాడుతున్న అధ్యక్షురాలు శారదముదిరాజ్

బన్సీలాల్‌పేట్, మార్చి 10: మహిళలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మేకల శారదముదిరాజ్ అన్నారు. ఆదివారం బోయిగూడలోని ముదిరాజ్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళిలర్పించారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు మహిళా విభాగం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ, పాటలు, మ్యూజికల్ చైర్స్ నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. వివిధ రంగాల్లో ఖ్యాతిగాంచిన పలువురు ముదిరాజ్ మహిళలను సన్మానించి మెమెంటోలను అందజేశారు. కేక్ కట్‌చేసి సంబురాలు జరిపారు. మహిళా విభాగం నగర అధ్యక్షురాలు బి.మాలతిముదిరాజ్ ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది శిరీష, వీణ, మంజుల, స్వర్ణలత, గీత, పద్మ, ఇందిర, నాయకులు దివాకర్, సురేందర్, శ్రీనివాస్, పి.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీల్లో సకల వసతులు కల్పిస్తా..

ఎర్రగడ్డ, మార్చి 10 : కాలనీలకు దీటుగా బస్తీలకు సకల వసతులను కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళ్లటం జరుగుతుందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. బోరబండ డివిజన్ మధురానగర్ బస్తీలో ఆదివారం ఆయన పాదయాత్ర నిర్వహించి స్థానికులతో కలిసి మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. బస్తీ వాసులతో ఎమ్మెల్యే మాగంటి మాట్లాడుతూ.. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని.. వెంటనే పరిష్కరించటం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం అందుబాటులోకి వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. తాగునీరు, సీవరేజీ పైపులైన్లను జనాభాకు అనుగుణంగా విస్తరించటంతో దీర్ఘకాలిక సమస్యలు దూరమయ్యాయని వివరించారు. ఇంకేమైనా సమస్యలుంటే సంబంధిత అధికారుల ద్వారా వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాదయాత్ర సందర్భంగా అడుగడుగునా స్థానికులు స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మధురానగర్ అధ్యక్షుడు ఎం.ఆనంద్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు విజయకుమార్, ఏడీ మధు, బొట్టుశివ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ..

ఎర్రగడ్డలో డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి షరీఫ్‌ఖురేషీ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా ఆదివారం పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

ఆరు హామీలను అమలు చేయాలి

మారేడ్‌పల్లి, మార్చి 10: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఈస్ట్ మారేడ్‌పల్లిలోని అంబేద్కర్‌నగర్ బస్తీలో స్ట్రీట్ కార్నర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మల్కాజిగిరి ప్రాంతానికి ఈటల రాజేందర్‌కు ఏం సంబంధం అని ఒకాయన అంటున్నాడు.. ఈటల రాజేందర్ అనే వ్యక్తి ఒక కులానికో, మతానికో, ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని, తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఈస్థాయికి వచ్చిన బిడ్డను' అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ప్రజలకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ, కార్పొరేటర్ కొంతం దీపిక, బీజేపీ నాయకులు శ్రీగణేశ్, పిట్ల నాగేశ్‌ముదిరాజ్, భానుక మల్లికార్జున్, నరేశ్, బీఎన్ శ్రీనివాస్, విజయానంద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహేంద్రహిల్స్‌లోని త్రిమూర్తికాలనీలోని బీజేపీ సీనియర్ నాయకుడు నర్సింగ్‌రావు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడారు.

జ్యోతిష్యం భవిష్యత్‌కు మార్గదర్శకం

తెలుగు యూనివర్సిటీ: జ్యోతిష్యం మూఢనమ్మకం కాదని మంచి భవిష్యత్‌కు మార్గదర్శకమని ప్రొఫెసర్ సాంబశివరావు అన్నారు. ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో సంస్థ ఆధ్వర్యంలో జ్యోతిష్య పండితులకు జ్యోతిష్య శిరోమణి, జ్యోతిష్యగురువు, జ్యోతిష్య భీష్మ, జ్యోతిష్య ఆచార్య, జ్యోతిష్య వాస్తు పండిట్, జ్యోతిష్య వాస్తు రత్న, జ్యోతిష్య విశారద, జ్యోతిష్య బ్రహ్మ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. జ్యోతిష్యంలో విస్తృత పరిశోధనలు జరగాలని ఆకాంక్షించారు. ఎన్. ఎస్ లైవ్ ఆస్ట్రో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నరసింహస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గోపినాథ్, ఎస్.వి రమణారావు, అరుణ్‌కుమార్ పాల్గొని జ్యోతిష్యం విశిష్టతను వివరించారు. జ్యోతిష్య శాస్త్రాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో కోర్సులను నిరంతరం అందిస్తున్నామని ఔత్సాహికులు 9652 4755 66నంబర్‌లో సంప్రదించవచ్చని నరసింహస్వామి సూచించారు.

వన్యప్రాణులకు నీటి సదుపాయం కల్పించాలి

కవాడిగూడ: పశు పక్ష్యాదులు, వన్యప్రాణులు వేసవి తాపానికి గురికాకుండా తగినంత నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు రాజకీయ పార్టీలు చొరవ చూపాలని ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎన్వీరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు సీహెచ్ రంగయ్య తెలిపారు.

ఆస్తిపన్ను వివాదాలు పరిష్కరించుకోండి..

యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న డీసీ సేవా ఇస్లావత్

జూబ్లీహిల్స్, మార్చి 10 : ఆస్తిపన్ను వివాదాలను ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కార వేదికలో పరిష్కరించుకోవాలని యూసుఫ్‌గూడ డిప్యూటీ కమిషనర్ సేవాఇస్లావత్ అన్నారు. మార్చిలో ప్రతి ఆదివారం ఉదయం 9 : 30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పన్ను పరిష్కార వేదిక ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆదివారం జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ కార్యాలయంలో పరిష్కార వేదిక నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ క్యాంప్‌లో వివాదాల పరిష్కారంతో పాటు వన్ టైం సెటిల్‌మెంట్ ఆఫర్‌లో 2022–23 వరకున్న ఏరియర్స్‌పై 90 శాతం మాఫీ పథకంలో బకాయి ఉన్న పన్ను ఒకేసారి చెల్లించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ కమల్, ఇన్‌చార్జి ఏఎంసీ బాల్‌రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

బండ్లగూడ పరిధిలో ఏడు ఫిర్యాదులు

వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీసీ రవికుమార్

బండ్లగూడ : వినియోగదారులు ఆస్తిపన్నును చెల్లించడంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ అన్నారు. ఆదివారం ఆస్తిపన్ను పరిష్కార వేదికలో భాగంగా ఏడుగురు ఫిర్యాదులు చేశారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గర పడుతుండటంతో పన్నును చెల్లించాలని కోరారు. తద్వారా జరిగే అభివృద్ధికి సహకరించాలన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు వెలుగు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ

బీదలబస్తీ గ్రౌండ్‌లో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ

సికింద్రాబాద్, మార్చి 10: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల జీవితాలకు వెలుగని ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ అన్నారు. ఆదివారం సాయంత్రం సీతాఫల్‌మండి బీదలబస్తీ గ్రౌండ్‌లో సికింద్రాబాద్ నియోజకవర్గ స్థాయి సదస్సు హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ అధ్యక్షతన నిర్వహించారు. కృష్ణమాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. మాదిగలకు 30 ఏండ్లుగా తోడుగా ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి అండగా ఉండాలని చెప్పారు. వర్గీకరణతోనే మాదిగల బతుకుల్లో చీకటి తొలగిపోయి వెలుగు వస్తుందని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో మాదిగలు అవకాశాలు కోల్పోయారని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే మాలలు రాజకీయంగా ఎదిగారని గుర్తుచేశారు. కానీ మాదిగలను రాజకీయ పార్టీలు పట్టించుకోకుండా అన్యాయం చేశారన్నారు. ఈ నేపథ్యంలో 30 ఏండ్ల ఉద్యమాన్ని గుర్తించి ప్రధాని మోడీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేసేలా ప్రధాన మంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. అందుకే కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొర్ర భిక్షపతి మాదిగ, ఇనుముల నర్సయ్యమాదిగ, కొమ్ము శేఖర్‌మాదిగ, సీతారాం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

'దళితులు ఐక్యమై హక్కులు సాధించుకోవాలి'

హిమాయత్‌నగర్, మార్చి 10 : దళితులు ఐక్యమై హక్కులు సాధించుకోవాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు నిచ్చారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామిక, లౌకిక వ్యవస్థకు వ్యతిరేకంగా పాలన చేస్తోందని విమర్శించారు. మనువాద సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఇది ప్రమాదకరమైన పరిణామమన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రేటర్ అధ్యక్షుడు మద్దెల ప్రవీణ్‌కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు చిప్పరి సుబ్బారావు, రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటికాల గణేశ్, నాయకులు రాజు, ఎన్.రాంచందర్, కిరణ్‌కుమార్, సురేశ్ పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

గన్‌బజార్ వద్ద అన్నదానం చేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్

దాతలు ముందుకు రావాలి

కంటోన్మెంట్, మార్చి 10: అమావాస్య సందర్భంగా న్యూ బోయిన్‌పల్లి బాపూజీనగర్ నల్ల పోచమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ఫౌండర్ చైర్మన్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ప్రారంభించారు. సుమిత్రానాథ్ జ్ఞాపకార్థం వారి కొడుకులు అనిల్, సునీల్ పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.. భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా ప్రసిద్ధిచెందిన నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధికి దాదతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అజిత్‌కుమార్, పుట్టి నరసింహ, రామారావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయం వద్ద..

చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని జంపన ప్రతాప్ ప్రారంభించారు. అంతకుముందు అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. రెండో వార్డు గన్‌బజార్ ఉషా గోడౌన్ వద్ద బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు జాజుల విట్టల్‌రావు, విజయలక్ష్మి, సాయి, క్రాంతి, హరిహంత్, జనపాల శేఖర్, నర్సింగ్‌రావు, వినీత్, శివ తదితరులు పాల్గొన్నారు.